# బీసీల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం




**బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాకే నరేష్**

**అనంతపురం,జూన్18.అక్షర టైమ్స్:** బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో కోర్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాకేనరేష్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా బీసీలకు చేసింది ఏమి లేదని నిధులు లేని బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్ల నియామకం తప్ప ఏమి చేయలేదని రాష్ట్రంలో బీసీ కార్పొరేషన్లు దిష్టి బొమ్మలా ఉన్నాయని ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వానికి వెన్నుగా ఉంటే అధికారం లోకి వచ్చిన తరువాత బీసీలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు, అదేవిధంగా ఇచ్చిన హామీలలో 50ఏళ్ళు దాటిన వారికి పెన్షన్, నిరుద్యోగ భృతి, 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండరు, ఆదరణ పథకం అమలుతో పాటు పేదలను పూర్ టు రిచ్ చేస్తానని చెప్పి ఏ ఒక్కటీ అమలు చేయలేదని తెలిపారు. హామీల అమలు కోసం బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ స్వామి, రజక సంఘం జిల్లా అధ్యక్షులు మల్లేష్, ఉపాధ్యక్షులు మధు, సహాయకార్యదర్శి కదిరిప్ప, మురళి, వెంకటేష్, రామ్మోహన్, లింగమయ్య, శ్రీరాములు, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

www.akshratimes.com



తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం

అనంతపురము జిల్లా /శ్రీ సత్యసాయి జిల్లా

# భూములిచ్చిన రైతులకు త్వరలోనే పరిహారం ఇస్తాం

**- పేరూరు ప్రాజెక్టు పరిశీలన సందర్భంగా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ హామీ**

**- ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ తో కలిసి నియోజకవర్గంలో విస్తృత పర్యటన**

**- ఆముదం విత్తనం వేస్తూ రైతులుగా మారిన కలెక్టర్, ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్**

**- రైతుల పొలాలు, నసనకోట ఎంజేపీ పాఠశాల పరిశీలన**

**- సేంద్రియ వ్యవసాయం పెరగాలి.. ప్లాస్టిక్ నిర్మూలన జరగాలన్న కలెక్టర్**

**- ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన కలెక్టర్ పర్యటన**

**అనంతపురం,జూన్18.అక్షర టైమ్స్:** పేరూరు ప్రాజెక్ట్ కు నీరందించే పరిటాల రవీంద్ర సాగునీటి పథకం కాలువ కోసం భూములిచ్చిన ప్రతి రైతుకు త్వరలోనే పరిహారం అందిస్తామని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన ఎమ్మెల్యే పరిటాల శ్రీరామ్, పరిటాల సునీతతో కలిసి రామగిరి, కనగానపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీ బిజీగా గడిపారు. ముందుగా కనగానపల్లి మండల కేంద్రంలోని రెడ్డివారి కుంట చెరువు మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ చెరువు మరమ్మతులకు ఇప్పటికే 86లక్షల రూపాయలు విడుదల చేయగా.. ఈ పనులను కలెక్టర్, ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. గతంలో చెరువు కట్ట తెగి పొలాలకు నష్టం వాటిల్లిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా.. ఉపాధి హామీ పథకం కింద అక్కడ పనులు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రైతు శ్రీనాథ్ సాగు చేసిన వేరుసెనగ పంటను పరిశీలించారు. పంట ఎప్పుడు వేశారు.. ప్రస్తుతం ఎలా ఉంది.. దిగుబడి ఎంత వస్తుందన్నది తెలుసుకున్నారు. ఆ తర్వాత జీడిపల్లి రిజర్వాయర్ నుంచి - అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు (పేరూరు ప్రాజెక్ట్) వరకు జరుగుతున్న 54కిలోమీటర్ల పరిటాల రవీంద్ర సాగునీటి పథకం కాలువ పనులను పరిశీలించారు. వేపకుంట గ్రామ సమీపంలోని 32.2వ కిలోమీటర్ వద్ద ఈ పనులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ స్థానిక రైతులు పాల్గొన్నారు. అక్కడ పనుల పరిశీలన తర్వాత భానుకోట గ్రామ సమీపంలోని 30.6వ కిలోమీటర్ వద్ద అక్విడెక్ట్ పనులను చూశారు. పనుల పురోగతి గురించి తెలుసుకున్నారు. భూములిచ్చిన రైతులతో సమావేశమయ్యారు. అక్కడి నుంచి పేరూరు ప్రాజెక్టు వద్దకు వెళ్లారు. ప్రాజెక్టు మొత్తం కలియతిరుగుతూ మొత్తం అన్ని అంశాలు తెలుసుకున్నారు. రైతులతో సమావేశమయ్యారు. అక్కడి నుంచి



రామగిరి మండలం దుబ్బార్లపల్లి గ్రామ సమీపంలో జరుగుతున్న పనులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రామగిరి మండలం గురించి అద్భుతంగా వర్ణించారు. సూర్య వంశంలో పుట్టిన శ్రీరామచంద్రుని తరహాలో ఇక్కడ సోలార్ ప్రాజెక్టు ఉందని, అలాగే హనుమంతుడు ఉన్నాడన్న విధంగా పవన విద్యుత్ ఉందని, అలాగే బంగారం నిక్షేపాలు దాగి ఉన్న నేల ఇది అని వర్ణించారు. అయితే ఇలాంటి నేలలో సాగునీటి కొరత ఒక్కటి ఉందని, దీనిని తీర్చడానికే పరిటాల రవీంద్ర సాగునీటి కాలువను చేపట్టారన్నారు. ఈ పనులు ఇప్పటికే 30శాతం పూర్తయ్యాయని, రైతులకు ఇవ్వాల్సిన పరిహారం తొందర్లోనే అందుతుందన్నారు. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా 30వేల ఎకరాలకు నీరు అందుతుందని, అందుకే దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్టు చెప్పారు. అయితే ప్రాజెక్టు కోసం 2వేల ఎకరాలు అవసరం ఉందని, ఇప్పటి వరకు 750ఎకరాలు మాత్రమే సేకరణ జరిగిందన్నారు. రైతులు ముందుకొచ్చి భూములు ఇవ్వాలని కోరారు. అలాగే డ్రిప్ కు ఎలాంటి కొరత లేదని గత ఏడాది 14వేల హెక్టార్లకు ఇచ్చామని, ఈ ఏడాది 15వేల హెక్టార్లకు ఇస్తామని చెప్పారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. ఆ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ నుంచే ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చారన్నారు. పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ మేరకు 804కోట్లతో ప్రాజెక్టు ప్రారంభించారన్నారు. కానీ గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం వలన పనులు ముందుకు సాగలేదని.. భూమిలిచ్చిన రైతులకు పరిహారం కూడా ఇవ్వలేదన్నారు. ఇన్నేళ్లైనా రైతులు ఎక్కడా ఆగ్రహించకుండా ఓపిగ్గా ఉన్నందుకు వారికి ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. కచ్చితంగా రైతులందరికీ పరిహారం ఇప్పిస్తామని.. త్వరలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేసి.. పరిటాల రవీంద్ర కల సాకారాన్ని చేస్తామని చెప్పారు.

### రైతులుగా మారిన కలెక్టర్, ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్

రామగిరి, కనగానపల్లి మండల పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ రైతులుగా మారారు. కనగానపల్లి మండలం శివపురం గ్రామానికి చెందిన రైతు ఈడిగ వన్నూరప్ప వ్యవసాయ పొలంలో విత్తనం వేస్తూ రైతులుగా కనిపించారు. కలెక్టర్, శ్రీరామ్ తలపాగా చుట్టి.. పొలంలోకి దిగారు. వారిద్దరూ విత్తనం గొర్రు తోలగా ఎమ్మెల్యే సునీత ఆముదం విత్తనం వేశారు. రైతులు, అధికారులంతా దీనిని ఆసక్తిగా చూశారు. అనంతరం డీపీఎం లక్ష్మా నాయక్ ఆధ్వర్యంలో నసనకోట, గంగంపల్లి



గ్రామాల్లో నిర్వహించిన పెల్లెటేజేషన్ పీఎంఎస్ సోయింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు శ్రీరాములు 5ఎకరాల్లో పెల్లెటైజెడ్ సోయింగ్ డెమో నిర్వహించారు. రైతులకు ఎల్-నినో వాతావరణ పరిస్థితులకు చక్కటి పరిష్కారంగా పేలిటైజేడ్ పీఎంఎస్ ఉంటుందని కలెక్టర్ అన్నారు. అనంతరం రైతు లక్ష్మి పొలంలో 5 ఎకరాలలో పీఎంఎస్ సోయింగ్ చేశారు. ఆముదం, అనుములు, కందులు, సజ్జలు, అలసందలు, గోరుచిక్కుడు వంటి 25 రకాల బయోడైవర్సిటీ విత్తనాలకు బీజామృతంతో విత్తనశుద్ధి చేసి బంకమట్టి , ఘన జీవామృతం , బూడిదతో పెలిటైజేషన్ చేసిన విత్తన గుళికలు ఘన జీవామృతంతో కలిపి విత్తారు. రైతులంతా ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని సూచించారు. ఆ తర్వాత రామగిరి మండలం నసనకోట ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద ముత్యాలమ్మ మహిళా శక్తి - స్టీల్ రెంటల్స్ (భర్తన్ (స్టీల్) బ్యాంకు) ను ప్రారంభించారు. ప్లాస్టిక్ పేట్లు, గ్లాసుల స్థానంలో వీటిని వినియోగించేందుకు దీనిని తీసుకొచ్చారు. ప్లాస్టిక్ ను రూపు మాపే విధంగా స్టీల్ పాత్రల వినియోగాన్ని ప్రోత్సహించడం కోసమే దీనిని ప్రారంభించినట్టు చెప్పారు. ఇటీవల మనం తినే ప్రతి ఆహారాన్ని ప్లాస్టిక్ కవర్లలోనే తీసుకుంటున్నారని.. ఇది భవిష్యత్ లో తీవ్రమైన ప్రభావం చూపుతుందని కలెక్టర్ అన్నారు. కేవలం క్యాన్సర్ వంటివే కాకుండా జెన్యు పరంగా వచ్చే లోపాలు కూడా ఉంటాయన్నారు. అందుకే వీటి స్థానంలో స్టీల్ పాత్రలు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. నసనకోట ముత్యాలమ్మ ఆలయానికి ప్రతి వారం వేలాది మంది భక్తులు వస్తుంటారని, వారు తినేందుకు ఉపయోగించే ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు ఎక్కడపడితే అక్కడ వేయడం వలన ఇక్కడి వాతావరణమే దెబ్బతింటోందన్నారు. ప్రస్తుతం వాటిని పూర్తిగా పక్కన పెట్టి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, సిల్వర్ వంట పాత్రలు వినియోగించాలన్నారు. ఇక్కడ దుకాణాదారులు, గ్రామస్థులు మహిళలకు సహకరించాలని సూచించారు. ప్లాస్టిక్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. ఎమ్మెల్యే సునీతతో కలిసి పాఠశాల మొత్తం కలియతిరిగారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, ఇందులో ఎమ్మెల్యే సునీత కృషి, ప్రోత్సాహాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్పొరేట్ కంటే ధీటుగా పాఠశాల ఉందన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఆ తర్వాత విద్యార్థులతో కలిసి కలెక్టర్, ఎమ్మెల్యే సునీత ఆటలు ఆడారు. చల్లని సాయంత్రం వేళ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థినిలు అంతా కలిసిపోయి.. క్రీడల్లో పాల్గొన్నారు.

# ఆధార్ కార్డులోని తప్పిదంతో దేశ రక్షకుని బ్యాంకు ఖాతాలో ఇబ్బందులు








**పామిడి,జూన్18.అక్షర టైమ్స్:** పామిడి మండలంలోని కాలాపురం గ్రామానికి చెందిన మస్నథ్ వెంకటేష్ అని ఆధార్ కార్డులో నమోదు అయినది. ప్రభుత్వం వారు ఎంక్వయిరీకి వచ్చినప్పుడు డోర్ లాక్ ఉన్నందున ప్రక్క ఇంటి వారితో విచారించారని, వారు నా పేరును గొల్ల వెంకటేష్ అని చెప్పడంతో ఆ పేరు నమోదు చేసుకున్నారు దానివల్ల నా తనయుడైన మస్నథ్ శ్రీధర్ దేశరక్షకుడు (ఆర్మీ)లో పనిచేస్తున్నాడని, ఆయన పంపించిన డబ్బులను పామిడి ఆంధ్రాబ్యాంకులో డ్రా చేయాలంటే ఆధార్ కార్డు నెపమును చూపుతూ బ్యాంకు వారు ఇబ్బందులు పెడుతున్నారని గొల్ల మస్నథ్ వెంకటేష్ ఆవేదన వ్యక్తపరుస్తున్నాడు. కావున ఈ తప్పితాన్ని ఆంధ్రాబ్యాంకు పై అధికారులు క్షుణ్ణంగా విచారించి నాకు న్యాయం చేకూర్తులని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

# జూనియర్ కళాశాలలో పాముల సంచారం విద్యార్థుల్లో భయం

**- విద్యాశాఖ నిర్లక్ష్యంపై ఎస్ఎఫ్ఐ ఆగ్రహం**




**ఉరవకొండ,జూన్18.అక్షర టైమ్స్:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాముల సంచారం రోజురోజుకు పెరుగుతుండటంతో విద్యార్థులు, అధ్యాపకులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని ఎస్.ఎఫ్.ఐ అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఎం. హరూన్ రషీద్ తెలిపారు. కళాశాల ఆవరణలో తరచూ పాములు కనిపిస్తుండటంతో విద్యార్థులు కళాశాలకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందన్నారు. ఈ సమస్యపై పలుమార్లు కళాశాల ప్రిన్సిపాల్‌కు వినతిపత్రాలు అందజేసినా, ప్రిన్సిపాళ్లు మారుతున్నారే తప్ప సమస్యకు పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మండలంలోని వెలిగొండ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి విద్యార్థి చెన్నరాయుడు గేటు కూలిపడి తీవ్రంగా గాయపడిన ఘటనపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు. భోజన విరామ సమయంలో గేటు వద్ద ఆడుకుంటున్న విద్యార్థిపై ప్రధాన గేటు ఒక్కసారిగా విరిగిపడటంతో తలకు తీవ్ర గాయమై, ప్రభుత్వ ఆసుపత్రిలో ఎనిమిది కుట్లు వేసినట్లు తెలిపారు. పాఠశాల భవనాలు, గేట్లు, మౌలిక వసతుల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి ఉంటే ఇలాంటి ఘటనలు జరిగేవి కావని విమర్శించారు. ఈ రెండు ఘటనలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉరవకొండ ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం కొనసాగిస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు రాజేష్, నాయకులు పవన్, తిరుమలేష్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ కార్యదర్శికి సత్కారం



**అనంతపురం,జూన్18.అక్షర టైమ్స్:** జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జె. శివప్రసాద్ ను పలువురు కవులు ఆత్మీయంగా సత్కరించారు. ఏపీ గ్రంథాలయ పరిషత్ పూర్వ సభ్యులు, కవి గుత్తా హరి సర్వోత్తమ నాయుడు ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలోని కవులు రచయితలను ప్రోత్సహించాలని కోరారు. సంస్థ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# తాడిపత్రిలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం





**తాడిపత్రి/టౌన్,జూన్18.అక్షర టైమ్స్:** పట్టణ పరిధిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం "యోగేంద్ర" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆనంద్, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. యోగేంద్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 50 ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. సాధారణంగా అరకు, గండికోట వంటి ప్రాంతాలు మాత్రమే ప్రజలకు ఎక్కువగా గుర్తుంటాయని, తాడిపత్రి వంటి ప్రాచీన దేవాలయాల ప్రాముఖ్యతను రాష్ట్రవ్యాప్తంగా చాటి చెప్పేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాడిపత్రిలో యోగేంద్ర కార్యక్రమం నిర్వహించిన ద్వారా స్థానిక పర్యాటక, ఆధ్యాత్మిక క్షేత్రాలను మరింత గుర్తింపు లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. యోగతో శారీరిక, మానసిక ఆరోగ్యం ప్రజలు యోగా, ప్రాణాయామం చేయడం వల్ల శారీరిక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పొందుతారని, అనేక రోగాలు దరిచేరకుండా నివారించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగ మాస్టర్లు డాక్టర్ ఏ మురళీకృష్ణ, రవి ప్రసాద్, గోవిందరెడ్డి, మమతా కర్నూల్, ఎం రాజశేఖర్ రెడ్డి, తాడిపత్రి మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ భూమా నాగరాగిణి, ఇన్చార్జ్ ఆర్డీఓ రామ్మోహన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణమయ్య, జిల్లా టూరిజం అధికారి ఓబులమ్మ, యోగేంద్ర జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ లాల్య నాయక్, ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ తిరుపతి నాయుడు, సివిల్ సప్లై డి ఎం రమేష్ రెడ్డి, డ్వామా పీడీ సలీం భాష, మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, తాసిల్దార్ రవిచంద్ర, ఎంపీడీవో చలపతి, డి ఈ రాంప్రసాద్ రెడ్డి, ఏఈలు నాగేంద్ర, తేజ, ఏకనాథ్, ఎంఈఓ లు నాగరాజు, రామ గోవిందరెడ్డి, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ పర్పస్ స్థలాలపై జిల్లా పంచాయతీ అధికారి తనిఖీ



**ఉరవకొండ,జూన్18.అక్షర టైమ్స్:** పట్టణంలో గ్రామపంచాయతీకి చెందిన పబ్లిక్ పర్పస్ స్థలాలు అన్యాక్రాంతానికి గురయ్యాయన్న ఆరోపణలపై లోకాయుక్తలో ఫిర్యాదు నమోదైన నేపథ్యంలో జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు గురువారం పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పబ్లిక్ పర్పస్ స్థలాలను పరిశీలించి, వాటి ప్రస్తుత పరిస్థితిపై వివరాలు సేకరించారు. ఎంపీడీవో రవికుమార్, ఈవో పి ఆర్ డి సతీష్ కుమార్, పంచాయతీ ఈవోతో కలిసి పట్టణంలోని వివిధ ప్రాంతాలను సందర్శించిన ఆయన, గ్రామపంచాయతీకి చెందిన స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో, వాటిలో ఆక్రమణలకు గురైనవి ఎన్ని, వాటి విస్తీర్ణం ఎంత అనే అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. సంబంధిత రికార్డులను పరిశీలించి, ఆక్రమణలపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు సమాచారం. ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన స్థలాలను పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ గుంతకల్ నియోజకవర్గం సమన్వయకర్త వాసగిరి మణికంఠ

**ఘన స్వాగతం పలికిన నిస్వార్థ జనసైనికుడు రామాంజనేయులు**



**గుంతకల్,జూన్18.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి:** కసాపురం గ్రామం, నిస్వార్థ జనసైనికుడు రామాంజనేయులు ఆత్మీయ ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశ మహోత్సవానికి హాజరై జనసేన పార్టీ మూల సిద్ధాంతాల్లో ఒకటైన పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానంలో భాగంగా మొక్కను బహుకరించి శు భాకాంక్షలు తెలియజేసిన వాసగిరి మణికంఠ ఆయనతో పాటు గుంతకల్ జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్ జనసేన పార్టీ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్ సీనియర్ నాయకులు ఆటో రామకృష్ణ, గాజుల రాఘవేంద్ర, రామకృష్ణ, కత్తుల వీధి అంజి, మంజునాథ్, అమర్, పరశు, సూరి పెద్ద ఎత్తున కసాపురం గ్రామ జనసేన పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పింఛన్ల మంజూరుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

**చల్లా శ్రీనివాసులు సిపిఐ పార్టీ ముదిగుబ్బ మండల కార్యదర్శి**




**ముదిగుబ్బ,జూన్18.అక్షర టైమ్స్:** సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా రాష్ట్రంలో కొత్త పింఛన్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ ముదిగుబ్బ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ కొత్త పింఛన్లు ఇస్తామనడమే గాక 50 ఏళ్లు పైబడిన బీసీ లందరికీ కూడా పింఛన్లు పంపిణీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు , కాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న నేటికీ ఆ పింఛన్లు మంజూరుకు కనీస చర్యలు కూడా తీసుకోకపోవడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేస్తుందని పింఛన్లకు అర్హులైన ఎంతోమంది వృద్ధులు, వికలాంగులు, వితంతువుల తో పాటు 50 ఏళ్లు పైబడిన బీసీ ప్రజలందరూ పింఛన్లు ఎప్పుడు ఇస్తారా అని ఎంతో ఆశాభావంతో ఉన్న తరుణంలో ప్రభుత్వం నేటికీ ఆ పింఛన్ల విషయం పట్టించుకోకపోవడంతో వారంతా తీవ్ర నిరాశకు గురవుతున్నారని తెలిపారు , ఈ నేపథ్యంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే 15 లక్షల కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని ప్రకటించడమే గాక పింఛన్లకు ఈనెల 12వ తేదీ నుంచి దరఖాస్తులు కూడా స్వీకరిస్తారని ప్రచారం జరగడంతో పింఛన్ కోసం ఎదురుచూస్తున్న వారు సచివాలయాలు, మీసేవ కేంద్రాల వద్దకు పరుగులు పెడుతున్న తరుణంలో అక్కడ సిబ్బంది ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాచారం లేదని చెబుతుండడంతో వారంతా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని శ్రీనివాసులు పేర్కొన్నారు, కనుక ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరుకు తగిన చర్యలు తీసుకొని ఎన్నికల ముందు వారు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన పేర్కొన్నారు, లేని పక్షంలో త్వరలోనే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు చల్లా శ్రీనివాసులు ప్రభుత్వానికి తెలియజేశారు,

## అనుమతులు లేకుండా తవ్వేస్తున్నారు కొండ



**పెద్దవడుగూరు,జూన్18.అక్షర టైమ్స్:** మండలంలోని కంద్ల గూడూరు సమీపంలో ఉన్న కొండలో అనుమతులు లేకుండా తవ్వేస్తున్నారు కొండ లో కొందరు అక్రమంగా మట్టిని తరలిస్తూ కొండను కరిగిస్తున్నారు. ప్రభుత్వ పనుల పేరుతో కొండను తవ్వేస్తూ జేబులు నింపుకుంటున్నా అధికార యంత్రాంగం చోద్యం చూస్తున్నదని గ్రామస్తులు పలువురు విమర్శిస్తున్నారు.రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టిని టిప్పర్ల ద్వారా తరలించుకుపోవడంతో రోడ్లు కూడా అధ్వాన్నంగా తయారయ్యాయి. హెచ్ ఎల్ సి కాలువకు పనులు వచ్చాయంటూ కొందరు నాయకులు ఇష్టానుసారంగా కొండను ఆక్రమించి ఇదే అదునుగా తవ్వేసుకుని వెళ్తున్నా అధికారులు ఏమీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు వర్షాలకు నిలయంగా మారిన కొండలను సైతం పిండి చేస్తూ విలువైన మట్టిని తర లించు కుపోతూ కొండలను పిండి చేస్తున్నారు. ఇదేమని గ్రామస్తులు ప్రశ్నించినా వారికి డబ్బుతో సమాధానం చెబుతూ ముందుకు సాగుతున్నారు. ఈ విషయంపై మండల తహసీల్దారు ఉషారాణిని వివరణ కోరగా కంద్ల గూడూరు సమీపంలోని కొండలో మట్టిని తవ్వేందుకు అనుమతుల కోసం తమ వద్దకు ఎవరూ రాలేదని, ఎవరికీ అనుమతులు ఇవ్వలేదన్నారు.

## పేదల ఆకలి తీర్చే సేవా కార్యక్రమం లో సేవా భారత్ ట్రస్ట్



**రాయదుర్గం,జూన్18. అక్షర టైమ్స్:** మల్లాపురం గ్రామానికి చెందిన సతీష్ తన పుట్టినరోజు సందర్భంగా సేవా భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రాయదుర్గం పట్టణంలోని నిరాశ్రయులు, పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సేవా భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకు డు జి. గంగారామ్ మాట్లాడుతూ, పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాలను ఆడంబరాలకు దూరంగా సమాజ సేవకు అంకితం చేయడం అభినందనీయమన్నారు. అవసరంలో ఉన్న వారికి ఆహారం అందించడం గొప్ప సేవ అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సతీష్ మాట్లాడుతూ, తన పుట్టినరోజు సందర్భంగా నిరాశ్రయుల ముఖాల్లో చిరునవ్వు చూడడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సేవా భారత్ ట్రస్ట్ సభ్యులు, స్థానిక యువకులు, స్నేహితులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పుట్టినరోజు వేడుకల కంటే పేదల ఆకలి తీర్చడం గొప్ప ఆనందం" అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

## ఇండియన్ యాక్ట్స్ అవెర్నేస్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో" వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన సదస్సు



**రాయదుర్గం,జూన్18.అక్షర టైమ్స్:** రాయదుర్గం పట్టణం నందు ఇండియన్ యాక్ట్స్ అవెర్నేస్ వాలంటరీ ఆర్గనైజేషన్ రాయలసీమ రీజినల్ చైర్మెన్ మరియు అనంతపురం జిల్లా, యస్.సి.యస్.టి.విజిలేన్స్ అండ్ మోనటరింగ్ కమిటి సభ్యుదు బోమ్మిశెట్టి వెంకట రమణ (బాబు) ఆధ్వర్యంలో" వినియోగదారుల రక్షణ చట్టం పై నిర్వహించిన కార్యక్రమంలో" ముఖ్యఅతిథిగా ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు మాట్లాడుతూ, ప్రతి పౌరుడు నిత్యం, అనేక వస్తువులను, వినియోగిస్తున్నామని, అట్టి వస్తువులలో" నాణ్యత లోపం, వచ్చినా" వారంటీ అమలు పర్చక పోయినా" వినియోగదారుల మైన మనం ఏదో ఒక సందర్భంలోమోసపోతున్నామని, మనం ఉదయం వినియోగించే పేస్టు నుండి రాత్రి దోమల చక్రం వరకు మనం ఎన్నో వస్తువులు కోనుగోలు చేసినవి నాణ్యత లోపం వచ్చిన ఏడల, జిల్లా వినియోగ దారుల పోరం నందు ఫిర్యాదు చేసిన ఏడల పౌరులు న్యాయబద్ధగా" నష్టపరిహారం, రక్షణ, పొందడంతో పాటుగా, కంపెనీ యాజమాన్యలు, మంచి నాణ్యత కలిగిన వస్తు సామగ్రి తయారీ చెయ్యుటకు వినియోగదారుల పోరం కృషిచేస్తుందని, అంతే కాక " ప్రజలు నీరు, విద్యుత్, భీమా, వైద్యం, వంటి సత్వర న్యాయ సేవలు పొందుటకు భారత రాజ్యాంగం 42వ సవరణ ద్వారా" ఆర్టికల్ 39 ఎ ప్రకారము లోక్ అదాలత్ నుండి సత్వర న్యాయ సహాయం పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో" ఆర్గనైజేషన్ రాయలసీమ కమిటీ సభ్యులు, షేక్ అబ్దుల్లా, కృష్ణా రెడ్డి, హిమ్రాన్, శంకరప్ప, ఏలూరు జిల్లా సమన్వయ కమిటీ చైర్మెన్ గోపే రాజు కోటేశ్వరరావు, విజయనగరం జిల్లా మహిళా చైర్మెన్ లెంకా రాణి కుమారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యశ్వంత్ కుమార్, అయ్యంకి ప్రేమ్ నరసింహన్, లక్ష్మి, దేవరపల్లి గోపాల్, పలువురు స్థానిక సమాజిక కార్యకర్తలు పాల్గొన్నరు.

## ఆర్‌డీటీ కాలనీ విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



**ఉరవకొండ,జూన్18.అక్షర టైమ్స్:** మండల పరిధిలోని బూదగవి గ్రామంలోని ఆర్‌డీటీ కాలనీ వాసులు గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర విద్యుత్ సమస్యలను ఎదుర్కొంటూ వచ్చారు. తరచూ విద్యుత్ అంతరాయాలు, తక్కువ వోల్టేజ్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న కాలనీ ప్రజల సమస్యను గుర్తించిన ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకుని కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారు. దీంతో కాలనీ ప్రజలకు విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడి, దీర్ఘకాలిక సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లైంది. ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ సమస్య పరిష్కారానికి సహకరించిన పయ్యావుల సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించడంతో తమ ఇబ్బందులు తొలగిపోయాయని వారు హర్షం వ్యక్తం చేశారు

# నిరుపేదల పెన్నిధి మా వైవిఆర్



**పామిడి,జూన్18.అక్షర టైమ్స్:** వైయస్సార్సీపి గుంతకల్ నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి కుటుంబం ప్రజల కోసం తమని నమ్ముకున్న కార్యకర్తల కోసం నిరుపేదలకు వెన్నిధిగా ఎల్లవేళలా అండగా ఉంటూ ముందుకు వెళ్తున్న మహోన్నత నాయకుడని వైసిపి కార్యకర్తలు తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి నేతలు మాట్లాడుతూ మాజీ ఎంఎల్ఏ వెంకట్రామిరెడ్డి గడిచన 5 సంవత్సరాలలో సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తూ , ఎస్సీ, ఎస్టీ బిసి వర్గాలకు రాజకీయంగా, పరిపాలన పరంగా అవకాశాలు కల్పించారని.ఇదే పామిడిలో మాజీ ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ వీరాంజనేయులు,ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డి అండదండలతో పదవి పొందాడని, పోయిన ఎన్నికలలో వైసిపి పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మీరు వెన్నుపోటు పొడవ లేదాని మిమ్మల్ని ప్రశ్నిస్తున్నామన్నారు.. ఎన్నికల ముందర మీకుటుంబ సభ్యులను మీఅనుచర వర్గాన్ని తెలుగుదేశం పార్టీలోకి పంపించలేదాని మేము నిలదీస్తున్నారు.. మొన్న జరిగిన చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ళపూర్తి కార్యక్రమంలోనే కాదు,ప్రతి కార్యక్రమంలోనూ వైసిపి పార్టీకి వెన్నుపోటు పొడిచిన ఏ ఒక్కరిని గో బ్యాక్ అనడానికి వెనుకడుగు వెయ్యమని తెలియజేశారు. అదేవిదంగా మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ కుటుంబాన్ని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతోనే సామాజిక న్యాయం, సమాన ప్రాతినిధ్యం అనే అంశాలను ముందుకు తీసుకెళ్తూ బలహీన వర్గాలకు రాజకీయంగా ప్రోత్సాహం అందించడంలో వెంకటరామిరెడ్డి కుటుంబం చేసిన కృషిని పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రశంసిస్తున్నారు. దీంతో ఆయా వర్గాల్లో కుటుంబంపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి వాల్మీకి నాయకులు సూరి, మీసాల రామచంద్ర, బబ్లు, ప్రసాదు శ్రీను మరియు సాకే ఓబులేసు, రజాక్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## పామిడిలో యోగ దినోత్సవంను విజయవంతం చేయాలి



**పామిడి,జూన్18.అక్షర టైమ్స్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక పామిడి పట్టణంలో ఈ నెల 21న నిర్వహిస్తున్న యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి అశ్వర్థనాయుడు పిలుపునిచ్చారు. గురువారం టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యోగ మాస్టర్ సంధ్య మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవితానికి, ఒత్తిడిని సమస్యలను అధిగమించడానికి రోజు యోగా ధ్యానం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అస్వర్థనాయుడు,ప్రధానోపాధ్యాయుడు రాంకుమార్, యోగా మాస్టర్ సంధ్య,ఆర్ఎస్ఎస్ నాయకులు జోజోడే కుమార్, పట్రా శ్రీనివాసులు మనోజ్ కుమార్, పుంజా నాగరాజు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్సీ క్వాంటం టెక్నాలజీ కోర్సును సద్వినియోగం చేసుకోండి

**శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్**



**ధర్మవరం,జూన్18.అక్షర టైమ్స్:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక క్వాంటం వ్యాలీ కి అనుగుణంగా ఈ విద్యా సంవత్సరం నుండి బీఎస్సీ క్వాంటం టెక్నాలజీ కోర్సును స్థానిక రేగాటిపల్లి రోడ్డు నందు గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల నందు ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించటానికి ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ అనుమతులను మంజూరు చేసిందని కళాశాల ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మవరం పట్టణంలో గత 21 సంవత్సరాలుగా క్రమశిక్షణతో కూడిన డిగ్రీ విద్యను అందిస్తూ విద్యార్థులకు అందుబాటులో ఉన్నతమైన కోర్సులను ఉంచుతున్నామని వారు తెలిపారు. అలాగే ధర్మవరం పట్టణంలో బిసియే, బిబియే మరియు బీఎస్సీ క్వాంటం టెక్నాలజీ కోర్సును అందిస్తున్న ఏకైక కళాశాల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల అని కూడా వారు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకం వర్తిస్తుంది అని పేర్కొన్నారు.అడ్మిషన్ కోరు వారు 10వ, ఇంటర్, మరియు కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ, ఆధార్ కార్డు నకలు కాపీలతో తమ కళాశాల ఆఫీసు నందు పేర్లను నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.మరిన్ని వివరాలకు ప్రిన్సిపాల్ హర్ష వర్ధన్ - 9912679876, కళాశాల ఇంచార్జి రమేష్ -9052984089 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## ధర్మవరం వేరుశనగ విత్తన ప్రాసెసింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్





**ధర్మవరం,జూన్18.అక్షర టైమ్స్:** ధర్మవరం పట్టణంలోని శ్రీ సాయి సీడ్స్ మరియు విజేత అగ్రిటెక్ వేరుశనగ విత్తన ప్రాసెసింగ్ కేంద్రాన్ని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, పరిశీలించారు.రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు సరఫరా చేయనున్న వేరుశనగ విత్తనాల లభ్యత, నాణ్యత, మరియు ప్రాసెసింగ్ ప్రక్రియలను ఆయన క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు నాణ్యమైన, మొలకశాతం బాగున్న విత్తనాలను మాత్రమే పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. విత్తన శుద్ధి (రావవం ఎతీమ్ఎవత్) సక్రమంగా జరిగేలా చూడాలని, పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. స్టాక్ రిజిస్టర్లను నిశితంగా పరిశీలించిన కలెక్టర్, నిల్వల వివరాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ శ్రీ పరిటాల శ్రీరామ్ ,ఏపీ సీడ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ సుబ్బయ్య గారు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ సి నారాయణ నాయక్ ,ఏ డి ఏ ధర్మవరం లక్ష్మానాయక్ , ఏపీ స్టేట్ సీడ్ కార్పొరేషన్ డైరెక్టర్ కాటమయ్య , తాసిల్దార్ ధర్మవరం దేవరాజు ,ప్లాంట్ సూపర్వైజింగ్ ఆఫీసర్ సైలకుమారి(ఏడిఏ) ,అబ్దుల్ అలీ( ఏవో) ఏఈఓ జగదీష్ ,మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, ప్లాంట్ యజమానులు రమణారెడ్డి,కొండారెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## కేటిఎస్ కళాశాలలో తెలుగు పీ.జి కోర్సు ప్రారంభించాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్



**రాయదుర్గం,జూన్18.అక్షర టైమ్స్:** రాయదుర్గం కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు పీ.జి (ఎం.ఎ. తెలుగు) కోర్సు లేకపోవడం వల్ల స్థానిక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ, రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివఆవేదన వ్యక్తం చేశారు.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివమాట్లాడుతూరాయదుర్గం కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడంతో, ఇక్కడి విద్యార్థులు పీ.జి చదవాలంటే అనంతపురం, కడప, కర్నూల్, తిరుపతి, లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది.ఆర్థిక, సామాజిక, కుటుంబ కారణాల వల్ల చాలా మంది విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. తెలుగు మాధ్యమంలో డిగ్రీ చదివిన విద్యార్థులకు ఇంగ్లీష్ మాధ్యమంలో పీ.జి చేయడం దుర్భరంగా మారుతోంది. 2024-26 విద్యా సంవత్సరంలో తృతీయ సంవత్సరం బి.ఎ. స్పెషల్ తెలుగు చదివిన మరియు చదువుతున్న వందలాది విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా, కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వెంటనే తెలుగు పీ.జి (ఎం.ఎ. తెలుగు) కోర్సును ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నది.తెలుగు పీ.జి కోర్సు వస్తే తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి పరిరక్షణతో పాటు, ఉపాధ్యాయ వృత్తి, పరిశోధన రంగం, గ్రూప్స్, డీఎస్సీ వంటి పోటీ పరీక్షలకు స్థానిక విద్యార్థులు సన్నద్ధమయ్యే అవకాశం లభిస్తుంది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కేటిఎస్ కళాశాల ప్రిన్సిపాల్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ప్రభుత్వం, ఉన్నత విద్యా శాఖ అధికారులు వెంటనే స్పందించి రాయదుర్గం ప్రాంత విద్యార్థుల ఆకాంక్ష మేరకు తెలుగు పీ.జి కోర్సును మంజూరు చేయాలని ఎస్ఎఫ్ఐ విజ్ఞప్తి చేస్తున్నది.వెంటనే చర్యలు తీసుకోకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసిపెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జస్వంత్ సింహాద్రి సమీర్ వలి తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లను నరకవద్దు పర్యావరణాన్ని కాపాడండి





**పామిడి,జూన్18.అక్షర టైమ్స్:** మోహరం పీర్ల పండుగ సందర్భంగా పచ్చని చెట్లను నరక వద్దని పర్యావరణాన్ని కాపాడుకోవాలని పామిడి అటవీశాఖ సెక్షన్ అధికారి ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అటవీశాఖ అధికారి, డివిజన్ అటవీశాఖ (రేంజర్) అధికారి ఆదేశాల మేరకు పామిడి గుంతకల్ వజ్రకరూర్ మండలాల ప్రజలు మోహరం పీర్ల పండుగ కొద్ది సేపటి ఆనందం కోసం గుండంలోనికి చెట్లను నరికి పర్యావరణ సమతుల్యం అందించే భాగ్యమును నాశనం చేయకండని పామిడి అటవీశాఖ సెక్షన్ అధికారి కర్రిముల్లా, బీట్ అధికారి రామచంద్ర పేర్కొన్నారు. కావాలంటే ఎండిన ముద్దులను,కంపచెట్లను గుండంలోనికి వేసుకోండి అని తెలిపారు. చెట్లు ప్రగతికి మెట్లు దేశంలోని మానవ లోకానికి ఆరోగ్యం ఆహ్లాదకర వాతావరణం అందిస్తున్న పచ్చని చెట్లు వీటివల్ల వర్షాలు పుష్కలంగా కురుస్తాయని, పాడిపంటలు సమృద్ధిగా ఉంటాయన్నారు. కొద్దిసేపటి పైశాచిక ఆనందం సంబరాల కోసం పచ్చని చెట్లను నరికి ఎడారి ప్రాంతాలుగా మార్చవద్దని విజ్ఞప్తి చేశారు.

## పామిడిలో స్పోర్ట్స్ అండ్ గైడ్స్ పై విద్యార్థులు భారీ ర్యాలీ





**పామిడి,జూన్18.అక్షర టైమ్స్:** పామిడిలోని టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తమ పిల్లలను చేర్చాలని పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే తమ పాఠశాలలో చేర్చాలనే నినాదాలు చేస్తూ బారీగార్యాలీ చేశారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, ప్రత్యేక క్రీడలు, ఎన్ సి సి, స్పోర్ట్స్, యోగ కార్యక్రమాలు ఈపాఠశాల ప్రత్యేకతని ప్రధానోపాధ్యాయుడు ఏం. రామకుమార్ తెలిపారు.

# కలెక్టర్ వారి ఆదేశాల మేరకు పిఎండిఎస్ పై అత్యవసర సమావేశం



**తాడిమర్రి,జూన్17.అక్షర టైమ్స్:** గురువారం ఉదయము కలెక్టర్ రెపెక్స్ సమావేశంలో జిల్లాలోని ప్రతి మండలంలో అన్ని శాఖల అధికారులతో సమావేసాము నిర్వహించడం జరిగిందని తాసిల్దార్ రెడ్డి లక్ష్మి తెలిపారు,,పిఎండిఎస్ పై ప్రత్యేకమైన డెమో సాంకేతిక సలహా సమావేశం మండల స్థాయి లో ఏదైనా ఒక గ్రామంలో మండల స్థాయి అధికారులు మండల స్థాయి అన్ని శాఖల అధికారులు వారి వారి శాఖకు సంబంధించిన ప్రత్యేక భాగస్వామ్యం తీసుకొని ప్రకృతి వ్యవసాయంలో భాగంగా పిఎండిఎస్ డౌట్ ప్రూఫ్ ఏటీఎం మోడల్స్ వంటి అనేక రకాల పద్ధతుల పైన మండల స్థాయి శిక్షణ కార్యక్రమము అత్యవసరంగా నిర్వహించలన్నారు,శుక్రవారం నాడు మండలంలోని సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్స్ ఎన్జీవోలు రెవెన్యూ శాఖ మండల పరిషత్ శాఖ వెలుగు హార్టికల్చర్ అగ్రికల్చర్ ఫారెస్ట్ విద్యా శాఖ వంటి డిపార్ట్మెంట్ల మండల స్థాయి అధికారులతో ఎమ్మార్వో కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రకృతి వ్యవసాయ విధానాలను అత్యవసరంగా విస్తృత స్థాయిలో అమలుపరచడం కోసము రైతుల్లో అవగాహన పెంచి క్షేత్రస్థాయి డెమోన్స్ట్రేషన్ చూపించి సాంకేతిక సమాచారాన్ని అందించలన్నారు,మండలంలోని రైతులను ప్రకృతి వ్యవసాయ విధానంలో ప్రోత్సహించే విధంగా రైతుల చేత ఎంతో కొంత విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయ విధానాన్ని పాటించటట్లుగా అవగాహన కల్పిస్తూ మరియు ప్రభుత్వ భూములు బంజరు భూములు బీడు భూములు దేవాదాయ ధర్మాదాయ భూములు విద్యాలయాల కాంపౌండ్ల లో పెరటి తోటలో ఉద్యానవన పండ్లతో ఈ విధానాలను అమలుపరిచి ప్రకృతి వ్యవసాయాన్ని చేయాలని రైతుల్లో ఉత్సాహాన్ని నింపలన్నారు,ఈ విధానం పట్ల ప్రత్యేకంగా చొర చూపించేటట్టుగా తయారుచేసి ప్రతి రైతు కొంతమేరకు ప్రకృతి వ్యవసాయాన్ని చేయాలని ఇందులో వ్యవసాయ అనుబంధ శాఖలు అన్నీ కూడా తమ పాత్రను పోషించి ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసి ఈ సీజన్లో రాబోతున్న ఎల్లినో ప్రభావాన్ని పారద్రోలి గడ్డు కాలంలో కూడా రైతులు వలస పోకుండా చూడాలి,లాభసాటి వ్యవసాయం చేసుకొని వారి కుటుంబ అవసరాలు తీర్చుకొని కొంత రాబడి కలిగేటట్లుగా ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన పంటలను మార్కెట్లో అమ్ముకొని రాబడి సాధించాలని సూచించడం అయినది ఎందులో భాగంగా ప్రతి డిపార్ట్మెంట్ నుండి ఒక కార్యాచరణ ప్రణాళికను తయారుచేసి మండల రెవెన్యూ అధికారి సమర్పించి వారు మండల స్థాయి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను తయారు చేయడమైనది ఎందులో భాగంగా 19వ తారీకు జూన్ నెల శుక్రవారం నాడు రెండు గంటల నుండి నిడిగల్లు గ్రామంలో సాంకేతిక సలహాల వర్క్ షాపు మరియు క్షేత్ర ప్రదర్శన జరుపబడునని మండలంలోని రైతులకు తెలియజేయడమైనది కావున సదరు సాంకేతిక సలహా వర్క్ షాప్ లో రైతు సోదరులు మహిళా రైతులు ఎన్జీవోలు పాల్గొని సాంకేతిక సలహా సూచనలను అమలు పరచబడిన క్షేత్రస్థాయి క్షేత్ర ప్రదర్శన స్థావరాలను రైతులకు చూపించి అవగాహన కల్పించబడును సదరు వర్క్ షాప్ కు మండలంలోని 10 రైతుసేవ కేంద్రాల పరిధిలోని రైతు సోదరులు మహిళా రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని సఫలీకృతం చేయవలసిందిగా కోరడమైనది, సదరు సమావేశంలో మండల రెవెన్యూ అధికారి శ్రీమతి రెడ్డి లక్ష్మి మండల పరిషత్ అధికారి శ్రీ రంగారావు,మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ పశు గణాభివృద్ధి అధికారి విద్యాశాఖ అధికారి వెలుగు శాఖ అధికారులు పాల్గొనడం అయినది.

## ఈనెల 28వ జరిగే పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి టీం సభ్యులందరికీ శిక్షణా తరగతులు



**నల్లచెరువు,జూన్18.అక్షర టైమ్స్:** ఈనెల 28వ ఆదివారం నాడు జరిగే పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి ఈరోజు నల్లచెరువు పిహెచ్సి సమావేశం వైద్యాధికారి డాక్టర్ అలేఖ్య ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు జరిగినవి ఈ తరగతులలో వైద్యాధికారి అలేఖ్య మాట్లాడుతూ మన మండలంలోని 0-5 సంవత్సరముల లోపల ఉండే పిల్లలు 3040 మందికి అందరికీ ఈనెల 28వ బూతుల వద్ద మరియు 29 మరియు 30వ తేదీలలో జరిగే గృహ దర్శనముల ద్వారా నూరు శాతం పిల్లలకు పోలియో చుక్క వేయాలని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో 6 రూట్ లు గా విభజించుకొని మండలంలోని అన్ని సచివాలయాలలో పరిధిలో మూడు శాతం చుక్కలు వేయాలని కోరారు. సిహెచ్వో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈనెల 28 మరియు 29 మరియు 30వ తేదీలులో పల్స్ పోలియో చుక్కలు వేయనప్పుడు ఐదు సంవత్సరముల లోపల పిల్లలు ఎవరు కూడా మిస్ కాకూడదని పోలియో వ్యాక్సిన్ శీతలీకరణ పద్ధతిలో వ్యాక్సిన్ మంచిగా ఉండే విధంగా చూసుకొని వ్యాక్సిన్ వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అందరూ వైద్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు సామాజిక కార్యకర్తలు మరియు గ్రామ నాయకులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని నూరు శాతం విజయవంతం చేయాలని కోరారు అంగన్వాడి సూపర్వైజర్ జయమ్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం కొరకు వైద్య సిబ్బందికి పూర్తిగా సహకరించాలని కోరారు పై కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అలేఖ్య సిహెచ్ఓ రామచంద్రారెడ్డి అంగన్వాడీ సూపర్వైజర్ జయమ్మ సూపర్వైజర్లు భారతి మరియు రెడ్డమ్మ ఫార్మసీ ఆఫీసర్ జై ప్రకాష్ హెల్త్ అసిస్టెంట్ ముస్తఫా మరియు సూర్యనారాయణ రెడ్డి అందరూ ఎంఎల్హెచ్పి లు . ఏఎన్ఎంలు అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు

## అనాధలకు 20 వేల ఆర్థిక సాయం అందజేసిన మానవతావాది రవిశంకర్



**యాడికి,జూన్18.అక్షర టైమ్స్:** మండల కేంద్రానికి చెందిన శివప్రసాద్ హత్యకు గురికావడం, ఆయన భార్య హైమావతి జైలుకు వెళ్లడంతో అనాధలుగా మారిన నలుగురు చిన్నారుల పరిస్థితిని పత్రికల ద్వారా తెలుసుకున్న అనంతపురం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.ఎం. రవిశంకర్ మానవత్వాన్ని చాటుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో చిన్నారులు అనిత (10వ తరగతి), నాగనందిని (8వ తరగతి), వినీత (6వ తరగతి), కంబగిరి రాముడు (3వ తరగతి)లకు రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పిల్లల చదువులకు, అవసరాలకు ఈ నగదును వినియోగించాలని రవిశంకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో యాడికి సర్కిల్ సబ్ ఇన్‌స్పెక్టర్ జి. గోపాల్, జిల్లా బాలల రక్షణ సమితి ఔట్రీచ్ వర్కర్ కమలాక్షి, అగాపే ఓల్డ్ ఏజ్ హోమ్ కరస్పాండెంట్ ప్రసాద్ పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలా.!

ఎక్సైజ్ అధికారులు దాడులు -- మూడు కేసుల నమోదు



**ఉరవకొండ,జూన్18.అక్షర టైమ్స్:** అనంతపురం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎస్.కె.డి.వి. ప్రసాద్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం విక్రయాలు, బెల్ట్ షాపుల నిర్మూలన లక్ష్యంగా మంగళవారం నుంచి విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా గత రెండు రోజుల్లో ఉరవకొండ మండల పరిధిలో రెండు అక్రమ మద్యం విక్రయాల కేసులు, ఒక బహిరంగ మద్యపానం కేసును నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తులను అదుపులోకి తీసుకుని సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వెల్లడించారు. తనిఖీలతో పాటు ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో బహిరంగ మద్యపానం వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన చర్యలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ మద్యం విక్రయాలు, బెల్ట్ షాపుల నిర్వహణను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలకు, శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపైనా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ, తమ ప్రాంతాల్లో ఎక్కడైనా అక్రమ మద్యం విక్రయాలు లేదా బెల్ట్ షాపుల నిర్వహణ జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అక్రమ మద్యం నిర్మూలన కోసం స్టేషన్ పరిధిలో ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో ఉరవకొండ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్. రవిచంద్ర, సబ్ ఇన్స్పెక్టర్ వీరస్వామి, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అభివృద్ధి కోసం చేనేత ప్రముఖులు నీలూరి వెంకటస్వామి చేయూత



**ధర్మవరం,జూన్18.అక్షర టైమ్స్:** ధర్మవరం దివ్య ధర్మ పిరమిడ్ ధ్యాన కేంద్రం వ్యవస్థాపకులు చేనేత ప్రముఖులు నీలూరి వెంకట స్వామి గురువారం ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎమ్. వనిత వాణి కి కళాశాల అభివృద్ధి కోసం రూ 25 వేలు నగదు సహాయం అందజేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాల అభివృద్ధి కోసం విరాళం అందించిన దాత నీలూరు వెంకట స్వామి కికళాశాల అభివృద్ధి కమిటీ తరుపున బండి వేణుగోపాల్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు జుబిన్ తాజ్ మల్లికార్జున వనిత సునీతా తదితరులు పాల్గొన్నారు.

# బుక్కపట్నం మండలం కొత్తకోటలో దారుణం

భూవివాదం వేధింపులతో బాధితుడి ఆత్మహత్యాయత్నం - పరిస్థితి విషమం





**బుక్కపట్నం,జూన్18.అక్షర టైమ్స్:** మండలంలోని కొత్తకోట గ్రామంలో భూవివాదం నేపథ్యంలో చోటుచేసుకున్న ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. గ్రామానికి చెందిన చెవిటి పెద్ద కేశప్ప అనే వ్యక్తి తనకు పిత్రార్జితంగా వచ్చిన ఇంటి స్థలం గత 60 సంవత్సరాలుగా తమ అనుభవంలో ఉందని చెబుతున్నాడు. ఆ స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు ప్రయత్నిస్తుండగా, అదే గ్రామానికి చెందిన పల్లగొర్ల వినోద్, పల్లగొర్ల సోమశేఖర్, చెవిటి వెంకటనారాయణ, పల్లగొర్ల గంగాద్రి తదితరులు ఆ స్థలం తమదేనంటూ అడ్డుకుంటూ పలుమార్లు దాడులకు పాల్పడినట్లు బాధితుడు ఆరోపిస్తున్నాడు. గతంలో, బుక్కపట్నం తహసిల్దార్ కు ఈ స్థలంలో సర్వే నిర్వహించి తమకు న్యాయం చేయాలని పెద్దకేశప్ప , కోరితే పలుమార్లు రెవెన్యూ సిబ్బంది గ్రామాన్ని సందర్శించినప్పుడు, వినోద్ సోమశేఖర్ గంగాద్రి వెంకట్ నారాయణ అందుబాటులో ఉండకుండా రెవెన్యూ సిబ్బందికి సహకరించకుండా సమస్యను ఇంకా జటిలం చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు గతంలో జరిగిన దాడుల్లో పెద్ద కేశప్పకు పళ్లు ఊడిపోవడంతో పాటు తలకు తీవ్ర గాయాలు అయినప్పటికీ, వేధింపులు మాత్రం ఆగలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మరోసారి దాడికి యత్నించారని, నిరంతర వేధింపులు, బెదిరింపులు, దౌర్జన్యాలను భరించలేక పెద్ద కేశప్ప ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం. బాధితుడి పరిస్థితి విషమించడంతో అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. "నాకు ఏదైనా అపాయం జరిగితే దానికి పూర్తి బాధ్యత వినోద్, సోమశేఖర్, గంగాద్రి, వెంకటనారాయణలదే" అని బాధితుడు ఆరోపించినట్లు తెలిసింది. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా జరుగుతున్న ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆందోళన వేక్తం చేసారు

# కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఉత్తమ వ్యాయామాల గురించి మీకు తెలుసా..?



వేయించిన ఆహారాలు, ఒత్తిడి క్రమంగా కాలేయాన్ని బలహీనపరుస్తాయని చెబుతున్నారు నిపుణులు. మందుల సహాయం తీసుకునే ముందు కాలేయాన్ని లోపలి నుండి బలోపేతం చేసే కొన్ని వ్యాయామాల గురించి తెలుసుకుందాం. మీ కాలేయం సంవత్సరాల తరబడి ఫిట్‌గా, చురుగ్గా ఉండాలని మీరు కోరుకుంటే, ఉత్తమ.. శరీరంలోని ప్రతి భాగం చాలా ముఖ్యమైనది. కానీ ఈ యంత్రం ఇంజిన్ బలహీనంగా మారితే ఏం జరుగుతుంది? మన శరీరంలో కాలేయం ఎంతో ముఖ్యమైది. ఇది శరీరంలోని అతి ముఖ్యమైన, కష్టపడి పనిచేసే అవయవాలలో ఒకటి. కాలేయం ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడటమే కాకుండా శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడానికి కూడా పనిచేస్తుంది.

**కపాలభాతి ప్రాణాయామం**

ఇది కాలేయానికి అత్యంత ప్రభావవంతమైన యోగా ఆసనం అని భావిస్తారు. ఈ ప్రాణాయామంలో వేగంగా గాలి వదులుతూ కడుపు లోపలికి, బయటకు కదిలిస్తూ ఉంటుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. రోజూ 5-10 నిమిషాలు కపలాభతి చేయడం వల్ల కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. కపలాభతి అనేది ఒక శక్తివంతమైన ప్రాణాయామం, దీనిలో శ్వాసను వదులుతున్నప్పుడు ఉదర కండరాలు వేగంగా సంకోచిస్తూ సడలిస్తుంటాయి. ఇది కేవలం శ్వాస ప్రక్రియ మాత్రమే కాదు, ఒక రకమైన డీటాక్స్ కూడా.

**కాలేయానికి ఎలా ఉపయోగపడుతుంది?**

కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది: కపలాభతి కడుపులోని అంతర్గత అవయవాలను సక్రియం చేస్తుంది. ఇది కాలేయంపై పేరుకుపోయిన కొవ్వును తగ్గిస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది: ఈ ప్రాణాయామం కాలేయం వైపు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. కణాలు ఎక్కువ ఆక్సిజన్‌ను అందించడానికి, మెరుగ్గా పనిచేయడానికి వీలు కల్పిస్తుంది. డీటాక్స్‌లో సహాయపడుతుంది: కపలాభతి శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగిస్తుంది. కాలేయం పనిని సులభతరం చేస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది: మానసిక ఒత్తిడి కాలేయ ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. కపలాభతి మనస్సును ప్రశాంతపరుస్తుంది. మరియు హార్మోన్లను సమతుల్యంగా ఉంచుతుంది. మీ కాలేయం ఆరోగ్యంగా ఉండాలని, జీవితాంతం వ్యాధులకు దూరంగా ఉండాలని మీరు కోరుకుంటే, ప్రతి ఉదయం కేవలం 10 నిమిషాలు కపలాభతి ప్రాణాయామం చేయడం అలవాటు చేసుకోండి. యోగ ఒక బహమతి లాంటిది. ఇది ఎటువంటి ఖర్చు లేకుండా మిమ్మల్ని అంతర్గతంగా ఆరోగ్యంగా చేస్తుంది.

# రాత్రి పూట వెల్లుల్లి తింటే ఆరోగ్యానికి ఎన్ని లాభాలో తెలుసా..?



వెల్లుల్లి ఒక అద్భుతమైన ఔషధ గుణాలు కలిగిన పదార్థం. రాత్రి పడుకునే ముందు పచ్చి వెల్లుల్లిని తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది ఒత్తిడిని తగ్గించడంతో పాటు నిద్రను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యం, షుగర్, కొలెస్ట్రాల్, బరువు నియంత్రణలోనూ సహాయపడుతుంది. వెల్లుల్లిని రాత్రి పడుకునే ముందు తింటే మన శరీరానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. వెల్లుల్లిలో ఉండే సహజ గుణాలు శరీరాన్ని శుభ్రం చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పచ్చి వెల్లుల్లి మన శరీరాన్ని, మనసును రిలాక్స్ చేస్తుంది. ఒత్తిడిని తగ్గించి నిద్ర సమస్యలను దూరం చేస్తుంది. మెదడు నాడీ వ్యవస్థపై మంచి ప్రభావం చూపి గాఢమైన నిద్ర పట్టేలా చేస్తుంది. నిద్రలేమితో బాధపడే వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. వెల్లుల్లి శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది. షుగర్ ఉన్నవారికి ఇది సహజ ఔషధంలా పని చేస్తుంది. రోజూ తగిన మోతాదులో తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. పచ్చి వెల్లుల్లి తినడం వల్ల అధిక కొలెస్ట్రాల్ సమస్య తగ్గుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి శరీరానికి అవసరమైన మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. దీనివల్ల గుండె జబ్బుల నుంచి రక్షణ లభిస్తుంది. వెల్లుల్లిలో యాంటీబాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని రోగాల నుంచి కాపాడతాయి. తరచుగా జలుబు, దగ్గు, జ్వరం వచ్చే వారికి ఇది ఒక రక్షణ కవచంలా పని చేస్తుంది. పచ్చి వెల్లుల్లి శరీరంలోని కొవ్వును వేగంగా కరిగించడానికి సహాయపడుతుంది. ఇది మెటబాలిజంను పెంచి బరువు తగ్గాలనుకునే వారికి ఉపయోగపడుతుంది. ఆకలిని నియంత్రించడం వల్ల ఎక్కువగా తినే అలవాటు తగ్గుతుంది. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. ఇది పూర్తిగా సహజమైన పద్ధతి. అయితే ఏవైనా అనూహ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే నిపుణుల సలహా తీసుకోవాలి.

# జామకాయ అనుకునేరు.. కానేకాదు! ఇదోక ప్రకృతి వరం.. క్యాన్సర్, ఊబకాయంకి దివ్యౌషధం..





ఆరోగ్యానికి మేలు చేసే కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ.. పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది.. ప్రతిరోజూ మనం వంట కోసం వివిధ రకాల కూరగాయలను ఉపయోగిస్తుంటాం.. అవి నాలుకకు రుచికరంగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంటాయి. అలాంటి కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ.. పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది. మరి వీటిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

**గుండె ఆరోగ్యానికి సప్లిమెంట్**

సీమ వంకాయలలో ఫైటోకెమికల్స్ అధికంగా ఉంటాయి. ఇవి రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే ఇందులో ఉండే మైరిసెటిన్ కొలెస్ట్రాల్, వాపు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

**చర్మ క్యాన్సర్ నివారణకు దివ్యౌషధం**

సీమ వంకాయ లోప, బయటి తొక్కలో క్యాన్సర్‌ను నివారించగల యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది చర్మ క్యాన్సర్‌ను నివారించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది.

**హిందీ సప్లిమెంటరీ పరీక్షకు ఒకేఒక్కడు.. ఇన్విజిలేటర్లేమో ముగ్గురు!**

శరీరంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం

శరీరంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సీమ వంకాయ ఒక గొప్ప ఆహారం. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది టైప్ 2 డయాబెటిస్ రోగులు తినడానికి ఉత్తమమైన కూడా.

**లివర్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది**

సీమ వంకాయకు కాలేయంలో అనవసరమైన కొవ్వు పేరుకుపోకుండా నిరోధించే సామర్థ్యం ఉంది. గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఇది మంచి ఆహారం. ఎందుకంటే దీనిలోని %దీ%9 ప్రోటీన్ పిండం అభివృద్ధికి, ముఖ్యంగా మెదడు, వెన్నుపాము అభివృద్ధికి సహాయపడుతుంది. ఇది అకాల జనన అవకాశాలను తగ్గిస్తుంది. అధ్యయనాల ప్రకారం సీమ వంకాయలో లుకేమియా, గర్భాశయ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్ కణాల పెరుగుదలను నెమ్మదింపజేసే ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. వంకాయలోని యాంటీఆక్సిడెంట్లు మరియు పోషకాలు కణాల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి. ఇది శరీరం యొక్క వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుందని అనేక అధ్యయనాలు చూపించాయి. అలాగే, ఈ వంకాయ వాపుకు దివ్యౌషధం. విటమిన్ సి సమృద్ధిగా ఉండే ఈ కూరగాయ వర్షాకాలం, శీతాకాలంలో సాధారణంగా కనిపించే వివిధ బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి భలేగా సహాయపడుతుంది.

# ఇలాంటి గుణాలున్నావారు నిత్య అసంతృప్తి వాదులు.. వీరు సుఖంగా ఉండరు.. ఎదుటివారు ఉంటే ఓర్వలేరు..



మహాభారతంలోని ముఖ్యమైన పాత్రలలో ఒకరు విదురుడు. అంబిక దాసికి, వ్యాసుడికి జన్మించినవాడు విదురుడు. అతని తెలివితేటల కారణంగా ప్రజలు ఇప్పటికీ విదురుడిని గుర్తుంచుకుంటారు. విదురుడు తన జ్ఞానం, అనుభవం ద్వారా ధృతరాష్ట్రునికి చెప్పిన నీతులను విదుర నీతిగా ప్రసిద్ధిగంచాయి. వీటిని పాటించడం వల్ల జీవితం అత్యున్నత స్థాయిలో ఉంటుందని పండితులు చెబుతారు. అదే విధంగా మనిషి జీవితంలో ముందుకు సాగాలంటే సరైన మార్గదర్శకత్వం అవసరం.. అని విదుర్ నీతిలో అనేక విషయాలు చెప్పబడ్డాయి. మనిషి జీవితంలో ముందుకు సాగాలంటే ప్రతికూల ఆలోచనలు వదిలి సానుకూల ఆలోచనలు చేయాలి. మంది గొప్ప వ్యక్తుల జీవితాలు, ఆలోచనల నుంచి ప్రేరణ పొందవచ్చు. అలాంటి ఆలోచనలు జీవితంలో ముందుకు సాగడానికి ప్రతి ఒక్కరికీ సహాయపడతాయి. మహాభారతంలోని ముఖ్యమైన పాత్రలలో మహాత్మా విదురుడు ఒకరు. అతని తెలివితేటలు, జ్ఞానం, కృష్ణ భక్తీ వలన విదురుడిని నేటికీప్రజలు గుర్తుంచుకుంటారు. మహాత్మా విదురుడు చెప్పిన విధానాలను విదుర నీతి అంటారు. మహాత్మా విదురుడు ఎప్పుడూ అసంతృప్తిగా ఉండే వ్యక్తుల గురించి తన నీతి శాస్త్రంలో చెప్పాడు. వీరు ఎప్పుడు సంతోషంగా ఉండరు.. దుఃఖ పడుతూనే జీవితాన్ని గడిపెస్తారని అన్నారు. అసూయ విదుర నీతి ప్రకారం ఇతరుల పురోగతిని చూసి అసూయపడే వ్యక్తి తన జీవితంలో ఎప్పుడూ విచారంగా ఉంటాడు. ఈ రకమైన గుణం అంటే అసూయ గుణం వ్యక్తులకు ఆత్మవిశ్వాసం తక్కువగా ఉంటుంది. అసూయతో జీవించే వ్యక్తి అవతలి వ్యక్తిలో ప్రతికూలత ఆలోచనలను కూడా పెంచుతాడు. ద్వేషించే గుణం ద్వేషం లేదా అసహ్యం అనేది మిమ్మల్ని లోపలి నుంచి దహించి వేసే భావన . ఇతరుల పట్ల అకారణ ద్వేషం ఉన్న వ్యక్తి చివరికి ప్రతికూలత ను ఒంటరితనాన్ని ఎంచుకుంటాడు. అది తప్ప వీరికి మరేమీ మిగలదు. ఇతరులను ద్వేషించే వ్యక్తి తన దగ్గరి బంధువుల నుంచి కూడా దూరం అవుతాడు.

**గబ్బిలాల నుంచి వీటిని నేర్చుకుంటే.. జీవితంలో ఎప్పటికీ బాధపడరు.**

అసంతృప్తి జీవితంలో సంతోషంగా ఉండాలంటే ఉన్నదానితో సంతృప్తి చెందాలి. విదుర నీతి ప్రకారం తనకి ఉన్న దానితో సంతృప్తి చెందని వ్యక్తి ఎల్లప్పుడూ అసంతృప్తిగా ఉంటాడు. అలాంటి వారికి ఆనంద సాధనాలు ఉన్నప్పటికీ వారు ఎప్పుడూ సంతోషంగా ఉండరు.

**కోపం- అనుమానం**

కోపంగా ఉన్న వ్యక్తి జీవితంలో ఎప్పుడూ దుఃఖం ఉంటుందని మహాత్మా విదురుడు అన్నాడు. అధికంగా కోపం తెచ్చుకునే వ్యక్తి జీవితంలో సంబంధాలపై ప్రభావం చూపిస్తుంది. సంబంధాలను కూడా పాడు చేస్తుంది. ఇంకా విదుర నీతిలో ప్రతి చిన్న విషయాన్ని అనుమానించి, తన జీవితాన్ని నిత్యం సందేహంతో గడిపే వ్యక్తి జీవితం దుఃఖించదాంతోనే గడిచిపోతుందని చెప్పాడు. ఇతరులపై ఆధారపడి ఉండటం కష్టపడి పనిచేయడం ద్వారానే విజయం లభిస్తుంది. కష్టపడి పనిచేయడం మానేసి ఇతరులపై ఆధారపడే వ్యక్తికి సమాజంలో తగినంత గౌరవం లభించదు. అలాంటి వ్యక్తి ఎల్లప్పుడూ సంతోషంగా ఉండడు.